ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.6 | కనిష్ఠం 23.7
నిజామాబాద్ జిల్లా వార్తలు
5
శనివారం 28 జూన్ 2025






• జగన్నాథుడి ఊరేగింపు

• స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

• రథం లాగుతున్న భక్తులు

జై జగన్నాథ..

- నగరంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర
- జగన్నాథుడి నామస్మరణతో రథోత్సవం
- దారిపొడవునా భక్తుల నీరాజనాలు
- అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నిజామాబాద్ కల్చరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గోపాల కృష్ణ భగవాన్‌కి జై.. బలభద్ర మహరాజ్‌కి జై.. సుభద్ర మాతాకి జై.. అంటూ భక్తులు జగన్నాథుడి నామస్మరణలతో వైభవంగా జగన్నాథ రథోత్సవం సాగింది. రథంపై శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్రలను దర్శించుకొని భక్తులు తన్మయత్వం పొందారు. జిల్లా కేంద్రంలో పూరి జగన్నాథ రథోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్కాన్ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, బలభద్రుడు, సుభద్రలకు వారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పండితులు శుక్రవారం భక్తుల భజనలు, సంకీర్తనలతో రథంపై శోభాయమానంగా అలంకరించారు. ఇస్కాన్ నవీముంబాయి ఉపాధ్యక్షుడు వైష్ణవాంగ్రి సేవక్ దాస్, ఇస్కాన్ జిల్లా అధ్యక్షుడు సిద్ధ బలరాం దాస్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు ఇరువైపులా రథాన్ని శ్రీకృష్ణుడి నామస్మరణతో తాళ్లతో లాగుతూ ముందుకు సాగారు. జిల్లా కేంద్రంలోని కిషన్‌గంజ్ నుంచి ప్రారంభమైన రథోత్సవం గాంధీచౌక్, నెహ్రూపార్క్, పెద్దబజార్‌చౌరస్తా, పద్మనగర్ చౌరస్తా, గాయత్రీనగర్ చౌరస్తా పూలాంగ్ చౌరస్తా, హనుమాన్ జంక్షన్, ఎల్లమ్మగుట్ట చౌరస్తా, మీదుగా కిషన్ గంజ్ వరకు సాగింది. భక్తులు దారిపొడవున జగన్నాథున్ని రథోత్సవంపై దర్శించుకొని నీరాజనాలు పలికారు. భక్తులు మంగళహారతులతో, కొబ్బరికాయలతో రథోత్సవానికి స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు వేస్తూ ఆకట్టుకున్నారు. రథో త్సవానికి భక్తులు పూలవర్షంతో స్వాగతం పలికారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మడికాయలతో దిష్టితీసి పూజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరి జగన్నాథుని రథయాత్రకు దర్శించుకోలేని భక్తులకు జిల్లా కేంద్రంలో

మిగతా 8వ పేజీలో...



• ఎమ్మెల్యే ధన్‌పాల్ పూజలు

రోడ్డంతా.. బురద బురద!

- బురద రోడ్డే పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రానికి దారి
- ఇబ్బంది పడుతున్న గర్భిణులు, బాలింతలు
- బురదలో జారిపడుతున్న చిన్నారులు
- ఇంటికి తిరిగి పంపుతున్న ఉపాధ్యాయులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

7

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ తోడుదొంగలే..!

- రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

8

సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో బినోల క్రీడాకారిణికి బంగారు పతకం

7

విదేశీ వస్తువులు వాడొద్దు

- స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించొద్దు
- దక్షిణ మధ్య క్షేత్రసంఘటక్ జగదీష్ జీ



మాట్లాడుతున్న శాసనసభ బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాస్వామ్య హక్కులను ఇందిరా గాంధీ కాలరాసింది

- భారత దేశాన్ని నియంతలా పాలించింది
- అపాయింట్ మెంట్ దొరకకున్నా ఢిల్లీ చుట్టూ రేవంత్ రెడ్డి ప్రదక్షిణలు
- అబద్ధపు హామీలు, తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఫాంహౌస్ పాలన చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ఢిల్లీ పాలన చేస్తోంది
- శాసనసభ బీజేపీ పక్షనేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సుభాష్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని ఇందిర గాంధీ 1975 జూన్ 25న ఎమర్జెన్సీని విధించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిందని, దేశాన్ని నియంతలా పరిపాలించిందని శాసనసభ బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఎమర్జెన్సీ డే 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టి అపాయింట్‌మెంట్ దొరకకున్నా ఢిల్లీ చుట్టూ సీఎం రేవంత్ రెడ్డి ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. అబద్ధపు హామీల మీద, తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్‌లో ఫ్యామిలీ ఫస్ట్, పార్టీ సెకండ్, దేశం లాస్ట్ అన్నట్లు వ్యవహారం ఉంటుందని అన్నారు. బీజేపీలో మాత్రం దేశం ఫస్ట్, పార్టీ సెకండ్, ఫ్యామిలీ లీస్ట్‌గా ఉంటుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఫాంహౌస్ పాలన చేస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ఢిల్లీ పాలన చేస్తుందన్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి 42సార్లు ఢిల్లీ వెళ్లివచ్చాడన్నారు. రేవంత్ రెడ్డి సామంతరాజులాగే పరిపాలన చేస్తున్నాడన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేస్తే ప్రస్తుత ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని పీకల్లోతు కష్టాల్లోకి నెట్టివేసిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తప్ప.. రాష్ట్రం బాగు పడే పరిస్థితి ఉండదని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈనెల 29న జరిగే కేంద్ర మంత్రి అమిత్ షా సభను రైతులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శులు న్యాలం రాజు, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు బైకాన్ మధు, వెల్డింగ్ నారాయణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ఉత్తమ బోధన చేయాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేయాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో విద్యాశాఖ పనితీరుపై శుక్రవారం అధికారులతో కలిసి సమీక్షించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, రెసిడెన్షియల్, కేజీబీవీలలో నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావిడి పడకుండా ఇప్పటి నుంచే నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలన్నారు. అత్యుత్తమ బోధనను చేపట్టాలన్నారు.

మిగతా 8వ పేజీలో...



• సభా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అమిత్ షా పర్యటనకు భారీ ఏర్పాట్లు

- నగరంలో సభాస్థలికి ఏర్పాట్లు చేస్తున్న పార్టీ నేతలు, అధికారులు
- బందోబస్తుకు జిల్లాకు వచ్చిన కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసులు
- 29న పసుపు బోర్డును ప్రారంభించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ తదితరులు

నిజామాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జిల్లా పర్యటన కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 29న జరిగే పర్యటన కోసం కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులతో భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి పసుపు బోర్డు కా ర్యా లయం వరకు అక్కడి నుంచి బహిరంగ సభ వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. బహిరంగ సభకు భారీ ఎత్తున రైతులు తరలిరానుండటంతో పాలిటెక్నిక్ వద్ద పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్‌తో వినయ్ కృష్ణారెడ్డి పాటు పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో పలు దఫాలు సమీక్ష నిర్వహించారు. సభ విజయ వంతంగా జరిగేందుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, పార్టీ నేతలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శాసనసభ బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లాకు వచ్చి సమీక్షించి వెళ్లారు. అలాగే కేంద్ర వాణిజ్య శాఖకు చెందిన జాయింట్ సెక్రెటరీతో పాటు ఇతర అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

నగరంలో ట్రయల్ రన్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం నగరంలో పర్యటించే ప్రాంతాల్లో జిల్లా అధికారులు శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. కలెక్టర్, సీపీ ఆధ్వర్యంలో సమీక్షించడంతో పాటు హోంమంత్రి పర్యటించే ప్రాంతా లను శుక్రవారం పరిశీలించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన అధికారులు సైతం బందోబ స్తు తో పా టు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లాకు చేరుకోనున్నారు. ఆయన దాదాపు మూడు గంటల పాటు జిల్లా కేంద్రంలో ఉండనున్నారు. అమిత్ షాతోపాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఇతర నేతలు హాజరుకానున్నారు. మొదట ఆర్యనగర్‌లో ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి పాలిటెక్నిక్‌లో జరిగే రైతు సమ్మేళనంలో పాల్గొంటారు. అనంతరం బైపాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు పార్టీ నేతలు, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది.

ఏర్పాట్లపై నేతల సమీక్ష

బీజేపీ రాష్ట్ర శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం జిల్లాకు వచ్చి ఎంపీ అర్వింద్‌తో పాటు ఇతర నేతలతో ఏర్పాట్లపై సమీక్షించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలతో కలిసి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా నుంచే కాకుండా జగిత్యాల జిల్లా నుంచి కూడా పసుపు రైతులు హాజరయ్యే విధంగా ఈ ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. పసుపు బోర్డు కార్యాలయం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క), మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభంతో పాటు డీఎస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొననున్నట్లు సమాచారం.



'స్థానిక' రిజర్వేషన్లపై నేతల దృష్టి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కీలకం కానున్న రిజర్వేషన్లు
- రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి సిద్ధమవుతున్న పార్టీ నేతలు
- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

నిజామాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి రిజర్వేషన్లే కీలకం కానుండంతో ప్రధాన పార్టీల నేతలు వాటిపై దృష్టి పెట్టారు. సర్పంచ్‌ల నుంచి జడ్పీటీసీల వరకు రిజర్వేషన్ల ప్రాతిపదికన ఎంపిక జరగనుంది. ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలోని గ్రామాల్లో రిజర్వేషన్‌పై చర్చ కొనసాగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఈ రిజర్వేషన్‌కు అనుగుణంగానే పోటీకి సన్నద్ధమవుతున్నారు. రిజర్వేషన్ ప్రకటిస్తే పోటీకి సై అనేందుకు అన్ని పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పంచాయతీల పరిధిలో సర్పంచుల కోసం దృష్టి పెట్టిన నేతలు భారీగా ఖర్చు పెడుతున్నారు. మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో పోటీకి ప్రధాన పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో చట్టంలో మార్పు

గత ప్రభుత్వం హయాంలో రిజర్వేషన్ల కోసం పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తీసుకువచ్చింది. పదేళ్ల పాటు ఆ రిజర్వేషనే కొనసాగే విధంగా ఉత్తర్వులను ఇచ్చింది. ఆ రిజర్వేషన్లకు అనుగుణంగా ఎన్నికలను నిర్వహించింది. సర్పంచ్ నుంచి వార్డు షభ్యుల వరకు గ్రామ పంచాయతీల పరిధిలో ఆ రిజర్వేషన్లకు అనుగుణంగానే ఎంపికయ్యారు. మండల స్థాయిలోనూ ఎంపీటీసీలు, ఎంపీపీలు ఎన్నికయ్యారు. జడ్పీకి కూడా రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిజర్వేషన్లను సమీక్షిస్తామని ప్రకటించింది. దానికి అనుగుణంగానే కుల గణన చేపట్టింది. అన్ని కులాల జాబితాను ప్రకటించింది. బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తామని ప్రకటించడంతో పాటు శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. ఈ లోపు హైకోర్టు కూడా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని కోరింది. హైకోర్టు నిర్ణయం ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించడనుండ టంతో గ్రామ పంచాయతీలు మండల స్థాయిలో రిజర్వేషన్లకై చర్చ కొనసాగుతోంది. ఎన్నికల కోసం ప్రధాన పార్టీల నేతలు సిద్ధమవుతుండగా అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేస్తోంది. జిల్లాలో 545 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 5026 వార్డులు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 8 వార్డుల నుంచి 20 వార్డుల వరకు వీటిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వార్డులను విభజించడంతో పాటు మ్యాపింగ్ కూడా చేయనున్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 8లక్షల 51వేల 770 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 3లక్షల 97వేల 140 మంది ఉండగా మహిళా ఓటర్లు 4లక్షల 54వేల 613 మంది ఉన్నారు. వీరితో పాటు ఇతరులు 17 మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం 1562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మిగతా 8వ పేజీలో...

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

● రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు

నిజామాబాద్ అర్బన్, ,జూన్27(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకువెళ్లాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని యువి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఫ్రెషర్స్ డే కార్యక్రమం శుక్రవారం ఆర్మూర్ రోడ్‌లోని లక్ష్మి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ నుడాచైర్మన్ కేశవేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డాక్టర్ జీవన్ రావు, డాక్టర్ ప్రతిమరాజ్, కళాశాల నిర్వాహకుడు సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

ఆర్మూర్ రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు లోకముత్యంరెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ


బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వర్ని, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనీపూర్ గ్రామంలో శుక్రవారం సీసీడీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులను పంపిణీ చేశారు. ఆరోతరగతి నుంచి పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ బ్యాగులు, నిత్యవసర సరుకులు అందజేశారు. మాదాల చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఈ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో సీసీడీ మేనేజర్ ఠాగూర్, పీసీసీ డెలిగేట్ రాజారెడ్డి, భారత్ గ్యాస్ నర్స య్య, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లచ్చారెడ్డి, గంగారాం, సాయిలు, దేవ య్య, లక్ష్మణ్ ప్రజలు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న బెల్లాల్ చెరువు


అలుగు పారుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్27(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలతో పాటు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువులో నిజాంసాగర్ నీటిని విడుదల చేయడంతో చెరువు నిండి కళకళలాడుతుంది. బెల్లాల్ చెరువు అలుగు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో బెల్లాల్ శివారులోని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటి ప్రవాహన్ని శుక్రవారం మున్సిపల్ ఏఈ ముక్తార్ మొహినోద్దీన్, వాటర్ ఫిల్టర్ బెడ్ ఇన్‌చార్జి రఫీక్ పరిశీలించారు.

బోధన్‌లో ఘనంగా బోనాల పండుగ


బోనాలతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోధన్‌లో శుక్రవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం బోనాలను ఊరేగింపుగా నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని కులసంఘ పెద్దలు తెలిపారు. మహిళలు బోనాలను అమ్మవారికి ఆలయానికి తీసుకెళ్లి బోనాలు సమర్పించి ఓడిబియ్యం నింపి ప్రత్యేకపూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురియాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి ఆలయం, పెద్దమ్మతల్లి, నల్ల పోచమ్మ ఆలయాలకు బోనాలతో వెళ్లారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కులసంఘ పెద్దలు కోటఅబ్బయ్య, గంగాధర్, నడ్పి లక్ష్మయ్య, సుల్తాన్‌సాయిలు, వెండి లక్ష్మణ్, దాల్‌మల్క సాయిలు, కుల సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శివతండా ఉపాధ్యాయుడిని అభినందించిన డీఈవో

నవీపేట,జూన్27(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివతండా ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయుడు శివకుమార్‌ను అభినందిస్తూ శుక్రవారం డీఈవో అశోక్ సన్మానించారు. దక్షిణ భారత ప్రాంతీయ ఆంగ్ల శిక్షణ సంస్థ బెంగళూరులో జరిగిన 30రోజుల శిక్షణను శివకుమార్ పూర్తి చేశాడు. ఐదు రాష్ట్రాల నుంచి 170 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందగా ఇందులో 10మంది మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ సాధించగా ఇందులో శివకుమార్ ఉన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్, అశోక్, నవీన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడు శివకుమార్‌ను సన్మానిస్తున్న డీఈవో అశోక్

ఏకో టూరిజంతో స్థానికులకు ఉపాధి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

డొంకేశ్వర్ , జూన్27 (ఆంధ్రజ్యోతి): చిన్నయానం ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో టూరిజం ఏర్పాటుతో పర్యాటకుల తాకిడి పెరిగి స్థానికులకు ఉపాధి లభిస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డొంకేశ్వర్ మండలంలోని చిన్నయానం ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఈకో టూరిజం ప్రాంతాన్ని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌నుంచి తేలిన ప్రాంతాన్ని తిరుగుతూ పక్షులు, జింకలను చూశారు. టూరిజం ద్వారా స్థానికంగా ఉపాధి లభించడంతో గల్ఫ్‌కు వెళ్లే వారి సంఖ్య తగ్గిపోతుందన్నారు. లక్నవరం రామప్పా ప్రాంతాల మాదిరిగా చిన్న యానం బ్యాక్‌వాటర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, సాయిరెడ్డి, సంజీవ్, మారంపల్లి గంగాధర్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.


టూరిజం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలి

●పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి

ఆర్మూర్‌రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పట్టణంలోని పాలి టెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించనున్నా అమిత్‌షా బహిరంగా సభను విజయవంతం చేయాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కోటపాటి నర్సింహనాయుడు, బీజేపీ కిసా న్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కోరారు. శుక్రవారం ఆర్మూర్‌లోని రైతుసేవా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పసుపు రైతుల సం ఘం ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా ఉద్యమించి ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషితో కేంద్రప్ర భుత్వాన్ని ఒప్పించి సాధించుకున్న పసుపుబోర్డు కళ నెరవేరిన వేళ నిజామా బాద్ కేంద్రంగా కార్యాలయాన్ని ప్రారం భించ డానికి వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా బహిరంగ సభను విజయవంతం చేయా లని వారు కోరా రు. ఈ సందర్భంగా పసుపు రైతుల సమ్మేళ నాన్ని ఘనంగా నిర్వహిం చుకో వాలని ఆర్మూర్ సబ్‌డివిజన్‌లోని వివిధ గ్రామాలలో పసుపు పండించే రైతులందరు పాల్గొనాలని నాయకులు కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న కోటపాటి

అమిత్ షా సభను విజయవంతం చేయాలి

ఎడపల్లి : ఈ నెల 29న నిజమాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే అమి త్‌షా సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి పసుపు రైతులు ఎదురుచూస్తున్న పసుపు బోర్డు ను ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదేనన్నారు. అమిత్‌షా సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ నాయకులు కూరెళ్ళ శ్రీధర్, మల్లెపూల శ్రీనివాస్, పార్టీ మండల అధ్య క్షులు కోలా ఇంద్రకరణ్, నాయకులు అరుణ్, ప్రదీప్, సాయి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎమర్జెన్సీ పేరిట ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్


జైలుశిక్ష అనుభవించిన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి


మాట్లాడుతున్న బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు

● ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఎమర్జెన్సీ 1975 సంవత్సరంలో ప్రజాస్వామ్యాన్ని అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఖూనీ చేసిందని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో జైలు శిక్ష అనుభవించిన నియోజకవర్గానికి చెందిన పుప్పాలరాజేందర్, పొల్కం రవినాథ్, సిలివేరి శ్రీధర్, భూసాని గోవర్ధన్‌లను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సన్మానించారు. ఆనాటి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. 1975 జూన్ 25వ తేదీన ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నాయకులను జైలులో పెట్టించిన ఘనత ఘనత ఇందిరా గాంధీకే దక్కిందన్నారు. ప్రజాస్వా మ్యాన్ని అపహస్యం చేసిన ఆనాటి రోజులను చీకటి రోజులుగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అభివర్ణించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లోక భూపతిరెడ్డి, పెద్దోల్ల గంగారెడ్డి, కలిగోట గంగాధర్, పొల్కం వేణు పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పిల్లిశ్రీకాంత్ మాట్లాడుతూ 1977 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రశ్నించే గొంతుకలను అణచివేసి నిర్బంధంగా జైలులో వేశారని ఆయన పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించిన జూన్ 25న దేశంలో చీకటి రోజు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గణేష్, నాగభూషణ్, రాము, గోపాల్, రాజు, వినయ్, కిరణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛమైన కల్లు అందించేందుకు కృషి చేయాలి'


మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి

కోటగిరి,జూన్27(ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించేందుకు గీత కార్మికులు కృషిచేయాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని రాంపూర్ రోడ్డులో ఈత చెట్ల పెంపకాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ఈతవనాన్ని పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా కృషిచేశామన్నారు. కోటివరాల కింద గీత కార్మికులకు ఐదెకరాల భూమి ఇచ్చామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో 5వేల చెట్లు పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. రాంపూర్ ఈత వనంలో గీత కార్మికులు కల్లు తీయడాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందించాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛమైన కల్లును తాగాలని, కల్తీకల్లు సేవించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. జిల్లాలో కల్తీకల్లు నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, ఎస్ఐ జమీల్, డీటీఎఫ్ ఎస్ఐ విలాస్ కుమార్, సుదర్శన్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సీసీఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్, నాయకులు శ్రీధర్ గౌడ్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'డ్వాక్రా సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగాలి'

జుక్కల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న డ్వాక్రాసంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను తీసుకొని ఉపాధిపొంది, ఆర్థికంగా ఎదగాలని జుక్కల్ మండల ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పాలకవర్గం నూతన కమిటీ సంఘసభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా సంఘ సభ్యులు శ్రీనిధి రుణాలు పొంది వారంలో మంచి రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు. అదేవిధంగా సీఆర్‌పీ జంగమ్మ, నర్సింగమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని వారు పిలుపునిచ్చారు.

వ్యవసాయ యాంత్రీకరణ కోసం దరఖాస్తులకు ఆహ్వానం

వర్ని, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సత్యనా రాయణ పురం గ్రామపరిధిలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్యదర్శి సాయిలు తెలిపారు. వ్యవసాయ ఉత్పాదక కోసం స్వీకరించే ఈ దరఖాస్తులను గ్రామ సచివాలయంలో అందజేయాలని ఆయన కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహ పంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకసౌకర్యాలు కల్పించారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

● ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు


నీటి నిల్వలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్ , జూన్27 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. పట్టణంలోని కమలనెహ్రూ కాలనీలో యుపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రైడేడ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని తొలగించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రతీ ఒక్కరు ఇంటి పరిసరాల ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, ఏఎస్ఎం కమలఉన్నారు.

భీమ్‌గల్ : సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిష నర్ గోపు గంగాధర్ తెలి పారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో వివిధ వార్డుల లో శానిటేషన్ పనులు చేపట్టారు. వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులు సోకే అవ కాశం ఉందన్నారు. కావున తమ ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ట్యాంకులు, టైర్లు పగిలిపోయిన పాత వస్తువు లు, పాత బకెట్లలో నిల్వ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పరిశు భ్రతపై అవగా హన కలిగించేందుకు ప్రతీ శుక్రవారం డ్రైడేగా చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి కిట్లను అందజేశారు.

మద్నూర్ : మండలంలోని పెద్దతడుగూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ మద్నూర్ ఎంపీడీవో రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఫ్రైడే డ్రైడేను నిర్వహిం చాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సయ్య, కారోబారి మారుతి, పాల్గొన్నారు.

మహమ్మద్‌నగర్ : మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటిపరిసరాలలో ఉన్న నీటిని తొలగించడంతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

'ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, నాయకులు

ఏర్గట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా చెల్లింపుల్లోని మిగులు నగదును రైతులకు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు రైతులు తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 44 వేల కోట్లకు కేవలం 19 వేల కోట్లు మాత్రమే ఇచ్చి 25వేల కోట్లు ఎగ్గొట్టిందని, మిగులు నగదు రైతులకు వెంటనే చెల్లించాలని రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసుధన్, సొసైటీ చైర్మన్‌లు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బర్మ చిన్ననర్సయ్య, కొలిప్యాక శ్రీను, అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లకు బస్సుల ప్రారంభం


బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోధన్ డిపో నుంచి కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం నూతన ఎక్స్‌ప్రెస్ బస్సులను శుక్రవారం ఆర్టీసీ డిపోమేనేజర్ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 1:15 గంటలకు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌కు బస్సు ప్రతిరోజు ఉంటుందన్నారు. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌కు ప్రతిరోజు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.

బాన్సువాడటౌన్ : తీర్థయాత్ర , విహారయాత్రలు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. భద్రాచలం , కాళేశ్వరం , ధర్మపురి , గాన్‌గాపూర్ , వేములవాడ , మెదక్‌చర్చి , రహమతాబాద్ దర్గా వెళ్లే వారికి డీలక్స్ బస్ సౌకర్యం కల్పిస్తామని , ఆసక్తి గల వారు గోపికృష్ణ 9063408477 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన న్యాయవాదులు


ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాదులు

బోధన్‌రూరల్,జూన్27(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శుక్రవారం బోధన్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. సమాజంలో న్యాయవాదుల పాత్ర చాలా ముఖ్యమైందని పేర్కొన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఆదుకోవాలన్నారు. న్యాయవాదులు తమ వృత్తితో పాటు సామాజిక, పౌర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లయితే వాటి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు రాములు, న్యాయవాదుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు బానోత్ రమేష్, ప్రధాన కార్యదర్శి సీహెచ్‌వీ హన్మంత్ రావు, న్యాయవాదులు పోశెట్టి, యూసుఫ్, అబీద్ హైమద్ సోఫీ, ఇంద్రకరణ్, రాఘవేందర్, గంగాధర్ గౌడ్, లక్ష్మణ్, సుధీర్ దేశ్‌ముఖ్‌లతో న్యాయవాదులు తదితరులున్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు అందజేత

రుద్రూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వాములవుతామని ఆశా కార్యకర్తలు రుద్రూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అయేషా సిద్దిఖీకి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలక్ష్మి, వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ లత, నాయకులు శోభ, లక్ష్మి, ప్రేమ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

బోధన్‌రూరల్ జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చామని టీయూసీఐ రాష్ట్ర కమిటీ నాయకులు మల్లేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జె.శంకర్ గౌడ్ అన్నారు. జూలై 9వ తేదీలోపు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల కార్మికులు సమ్మెకు వెళ్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సీతారాం, టీయూసీఐ, సీఐటీయూ సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన


నీటికోసం నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

కామారెడ్డిటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామపరిధిలో గల గురురాఘవేంద్ర కాలనీవాసులు నీటికోసం ఖాళీబిందెలతో శుక్రవారం నిరసన తెలిపారు. కాలనీ పరిసరాలలో నీటి వనరులున్న పంచాయతీ సిబ్బంది నిర్వాకంతో తమకు నీరు అందడం లేదని వాపోయారు. రెండు నెలల నుంచి నీటి సమస్యలను తీర్చాలని సిబ్బందికి కోరినప్పటికీ నామమాత్రంగానే స్పందిస్తున్నారని తెలిపారు. నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యోగాలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని పేర్కొన్నారు. వాటర్‌ట్యాంక్‌లో నీరు నిల్వ ఉంటు న్నప్పటికీ సిబ్బందికి సరాఫరా చేయరాకపోవడంతో నీళ్లు అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని కోరారు.

సరస్వతి దేవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

రాజంపేట, జూన్27(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో నూతనంగా ఇంటర్ ఫార్మాటెక్నాలజీ, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులను ప్రారంభించి, సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు డీఈవోరాజు భూమిపూజ చేశారు. కేజీబీవీ పదోతరగతిలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో జీఆర్‌పీఓ సుకన్య, ఎంఈవో పూర్ణచందర్‌రావు, ఎంఆర్‌వో జానకి, ఎంపీడీఓ రఘురాం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.



టీయూలో స్నాతకోత్సవానికి ముస్తాబైన సైన్స్ భవనం


సీనియర్ ప్రొఫెసర్లతో సమీక్ష నిర్వహిస్తున్న వీసీ యాదగిరి రావు

టీయూ స్నాతకోత్సవానికి భారీ ఏర్పాట్లు

- అధికారులతో వీసీ యాదగిరి రావు వరుస సమీక్షలు
- 19 ఏళ్ల తర్వాత రెండో స్నాతకోత్సవం
- ఘనంగా జరిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న వీసీ
- కాన్వకేషన్‌కు హాజరుకానున్న వర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

డిచ్‌పల్లి,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఏర్పడిన తర్వాత 2వ స్నాతకోత్సవం వచ్చే నెల 16న జరపాలని నిర్ణయించడంతో వీసీ ప్రొ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి తో కలిసి ఏర్పాట్లపై వేగవంతంగా చర్యలు తీసుకుంటు సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చిన స్నాతకోత్సవం ఎట్టకేలకు జూలై 16న జరగనుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు నోటిఫికేషన్‌లు ఇచ్చిన కాన్వకేషన్ వాయిదాలు పడుతు వచ్చింది. గత ఏడాది వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.యాదగిరిరావు కాన్వకేషన్ నిర్వహనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటు ముందుకెళ్లారు. ఇందుకు అనుకూలంగా వీసీ యాదగిరి రావు ఇటీవల చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి స్నాతకోత్సవ నిర్వహణపై వివరాలు అందించి ఆహ్వానం పలికారు. అందుకు ఆయన సానూకులత వ్యక్తం చేశారు. దీంతో వీసీ, రిజిస్ట్రార్‌లు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఇప్పటికే అధికారులతో సమీక్షలు నిర్వహించారు. కాన్వొకేషన్ విజయవంతం కోసం సీనియర్ అధ్యాపకులతో కమిటీలు ఏర్పాటు చేశారు.

● వర్సిటీ ఏర్పాటు అనంతరం 2వ స్నాతకోత్సవం

తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాడిన తర్వాత మొదటి సారి గత వీసీ అక్బర్ అలీఖాన్ హాయంలో 2013 నవంబర్ 13న నిర్వహించారు. అప్పటి నుంచి నేటి వరకు తెలంగాణ వర్సిటీ స్నాతకోత్సవం జరగ లేదు. కొందరు గతంలో వచ్చిన వీసీలు స్నాతకోత్సవం నిర్వ హణపై ప్రయత్నాలు చేసి నోటిఫకేషన్ ఇచ్చిన అది ముందుకు సాగాలేదు. ఎట్టకేలకు జూలై 16న స్నాతకోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానుండటంతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

● ప్రతిభ గల విద్యార్థులకు బంగారు పతకాలు

ఈ కాన్వకేషన్‌లో తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో యూజీ, పీజీ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. పీహెచ్‌డీ సాధించిన విద్యార్థులకు పట్టాలు అందిస్తారు. పలు విద్యాసంస్థల నిర్వహకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, రాజకీయ నాయకులు గోల్డ్ మెడల్స్, కాన్వకేషన్ ఏర్పాటుకు 33.80 విరాళాలు వచ్చిన్నట్లు తెలిసింది. 132 బంగారు పతకాలు తయారు చేయించారు. 19ఏళ్ల తర్వాత 2వ స్నాతకోత్సవం నిర్వహిస్తుండటంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



టీయూ పరిపాలన భవనం



టీయూ స్వాగత తోరణం


గ్రామంలో రథయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ధర్పల్లిలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

ధర్పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జగన్నాథ రథయాత్ర కన్నుల పండుగగా శుక్రవారం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రథయాత్రలో జగన్నాథ సమేతుడైన బలరామ సుభద్రుల విగ్రహ మూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో రథయాత్రను నిర్వహించారు. రథయాత్రను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కుమ్మరి గంగరాజం, ప్రవీణ్‌రెడ్డి, సుమన్, కమ్మరిగంగాధర్, రవి, రాజు, భక్తులు పాల్గొన్నారు.


జగన్నాథ సమేత బలరామ, సుభద్ర విగ్రహ మూర్తులు

కన్నుల పండువగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

భిక్కనూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో సంతోషిమాత ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి ఆధ్వర్యంలో పెద్దఎత్తున లోక కల్యాణార్థం హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


భిక్కనూరు నగరేశ్వర ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలి

- సీవోఈకి ఏబీవీపీ నాయకుల వినతి

డిచ్‌పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలని ఏబీవీపీ వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీవోఈ సంపత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు అమృత్‌చారి మాట్లాడుతూ వచ్చే సెమిస్టర్ పరీక్షలను, రెగ్యూలర్ పరీక్షలతో బ్యాక్‌లాగ్ పరీక్షలను నిర్వహించాలని వన్ టైం చాన్స్ ఇవ్వాలని సంపత్ కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్షయ్, పృథ్వి, మనోజ్, శ్రీను, పాల్గొన్నారు.


సీవోఈకి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

విదేశీ వస్తువులు వాడొద్దు.. స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించొద్దు!

- దక్షిణ మధ్య క్షేత్ర సంఘటక్ జగదీష్ జీ

కామారెడ్డి టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నామని దక్షిణ మధ్య క్షేత్ర సంఘటక్ జగదీష్ జీ అన్నారు. శుక్రవారం లింగాపూర్‌లోని ఓ పాఠశాలలో స్వదేశీ విధానాలు, స్వావలంబన్ భారత్ అభియాన్‌లో విద్యార్థుల పాత్రలపై అవగాహన సదస్సు చేపట్టారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నామన్నారు. చైనా, టర్కీ, అమెరికా వస్తువులు వాడొద్దని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక దేశంగా ఎదగడానికి మనం వాడే వస్తువుల నుంచే మొదలుకొని స్వదేశి ఆర్థిక విధానాలు పాటించడం శ్రేయస్కరమని తెలిపారు. పెద్దపెద్ద మాల్స్‌లలో కొనుగోలు చేయకుండా ఊర్లలో ఉండే దుకాణాల్లో వస్తువులు కొంటే స్వయం ఉపాధి పొందే వ్యక్తులను ప్రోత్సహించినట్లు అవుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత యువ ప్రముఖ్ రాహుల్ కుమార్, రంజిత్ మోహన్, సంతోష్‌గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జగదీష్‌జీ


బురదలోనే ఉర్దూ మీడియం పాఠశాలకు వస్తున్న చిన్నారులు

'ఆంధ్రజ్యోతి' పరిశీలన


అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న చిన్నారులు

రోడ్డంతా.. బురదమయం!

- బురద రోడ్డే పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రానికి దారి
- ఇబ్బంది పడుతున్న గర్భిణులు, బాలింతలు
- బురదలో జారిపడుతున్న చిన్నారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

బోధన్‌రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే బురదలో నడవాల్సిందేనా అని విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. బోధన్ పట్టణంలోని పాండుఫారంలో గల ఎంపీపీఎస్, పాండు ఫారం ఉర్దూ మీడియం పాఠశాల, పాండుఫారం అంగన్‌వాడీ కేంద్రాలు ఒకేచోట ఉన్నాయి. ఈ పాఠశాలలకు వెళ్లాలంటే బురదమయంగా మారిన రోడ్డుపై విద్యార్థులు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వరకు కురిసిన వర్షాలకు పాండుఫారం ప్రాంతంలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీకి వెళ్లాలంటే బురదలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్‌వాడీ కేంద్రానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం కోసం రావాల్సి ఉంటుంది. రోడ్డు అంత బురదమయంగా మారడంతో భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, అంగన్‌వాడీ చిన్నారి బురదలో జారి పడడంతో పిల్లల బట్టలు బురదమయంగా మారడంతో స్కూల్ టీచర్లు తిరిగి పిల్లలను ఇంటికి పంపించాల్సి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్న ఇలాంటి కొన్ని చోట్ల రోడ్డంతా బురదమయంగా మారడంతో పిల్లలు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. కావున ఈ రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు, చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మొరం రోడ్డు వేయాలని కాలనీవాసులు, అంగన్‌వాడీ టీచర్లు, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పిల్లలు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు..

● రజియా బేగం, పాఠశాల ఉపాధ్యాయురాలు



తమ పాఠశాలకు పిల్లలు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వచ్చే రోడ్డంత బురద మయంగా మారింది. చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలి.

వర్షాలతో పాఠశాలకు వచ్చే రోడ్డు బురద మయం

● శ్రీనివాస్ గౌడ్, ఆచన్‌పల్లి, బోధన్



తమ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాలు రెండు, ఒక ఉర్దూ మీడియం పాఠశాల ఉంది. వర్షాల కారణంగా పాఠశాలకు వచ్చే రోడ్డండా బురద మయంగా మారింది. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమ కాలనీలో బురదమయమైన రోడ్లను బాగు చేయాలి.

సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో

బంగారు పతకం సాధించిన బినోల క్రీడాకారిణి


సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన బినోలకు చెందిన మిట్టపల్లి రిత్విక



గెలుపొందిన పతకంతో మిట్టపల్లి రిత్విక

నవీపేట, జూన్ 27(ఆంధ్రజ్యోతి): స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 26వరకు ఒడిశా రాజధాని భువనేశ్వర్ కలింగ స్టేడియంలో జరిగిన 78వ సీనియర్ అక్విటిక్ నేషనల్ చాంపియన్ షిప్-2025 స్విమ్మింగ్ పోటీల్లో మండలంలోని బినోలకు చెందిన మిట్టపల్లి రిత్విక గోల్డ్ మెడల్ సాధించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి పోటీలలో పాల్గొన్న మిట్టపల్లి రిత్విక 50మీటర్ల బెస్ట్ స్ట్రోక్‌లో ఉత్తమైన ప్రతిభ కనబర్చి 33. 98 సెకన్‌లలో పూర్తిచేసి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. మిట్టపల్లి రిత్విక వచ్చే జూలై 14వ తేది నుంచి జర్మనీ రాజధాని బెర్లిన్‌లో జరిగే వరల్డ్ యూనివర్సిటీ పోటీల్లో ఇండియా తరఫున ఆమె ఈ పోటీల్లో పాల్గొననుంది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన మిట్టపల్లి రిత్వికను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కార్యదర్శి ఉమేష్, జిల్లా అధ్యక్షులు గడీల శ్రీరాములు అభినందించారు.



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అరవింద్

మోదీ ప్రభుత్వ హయాంలో 4కోట్ల ఇళ్ల నిర్మాణాలు

● ఎంపీ ధర్మపురి అర్వింద్ ● పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు

బాల్కొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక పీఎం ఆవాస్ యోజన పథకం కింద దేశంలోని నిరుపేదలకు నాలుగు కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్టు ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బాల్కొండ మండల కేంద్రంలో నియోజకవర్గ వికసిత్ భారత్ సంకల్ప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక 50కోట్ల జన్‌ధన్ అకౌంట్స్, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన వందేభారత్ రైళ్లు 130, స్వచ్ఛ భారత్‌లో భాగంగా మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతీ ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారని తెలిపారు. అనంతరం బీజేపీ బాల్కొండ అసెంబ్లీ ఇన్‌చార్జీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఎంపీ సమక్షంలో భారీగా బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన వారిలో బీఆర్ఎస్ ముప్కాల్ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, బాల్కొండ తాజా మాజీ ఎంపీపీ లింగా గౌడ్, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట్ రాజ్, బాల్కొండ ఉప సర్పంచ్ సుంకం శ్రీనివాస్, ముప్కాల్ ఉప సర్పంచ్ బ్రహ్మాదండి సువర్ణతో పాటు 150 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, మండల అధ్యక్షుడు అంబటి నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గెలిపించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా, 500లకే సిలిండర్, 200 యూనిట్ల కరెంటు తదితర కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని కోరారు. యువజన కాంగ్రెస్ నాయకులకు కూడా పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని అందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

సీజనల్ వ్యాధులపై గురుకుల విద్యార్థులకు అవగాహన

డిచ్‌పల్లి,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల, పాఠశాల సుద్దపల్లిలో శుక్రవారం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వై.శంకర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, డెంగ్యూ, మలేరియ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సూచించారు. హాస్టల్ పరిపరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కవిత, వైద్య సిబ్బంది గంగుబాయి, వెంకట్‌రెడ్డి, ఉదయ, కీర్తన, సుల్తాన, ఆశాలు సంధ్య, నిర్మల, మంజుల, నిరోష, పాల్గొన్నారు.

'డీవీకే స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం'

సిరికొండ జూన్ 27 (ఆంధ్రజ్యోతి) సాపాఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరులైన డీ.వీ.కృష్ణరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని బలమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నిజామాబాద్ రూరల్ - కామారెడ్డి జిల్లాల కార్యదర్శి వి.ప్రభాకర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డీవీ కృష్ణరెడ్డి 3వ వర్ధంతి కార్యక్రమాన్ని సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో శుక్రవారం మాస్‌లైన్ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికనుంగా కమ్యూనిస్టులు తమ పంథాను మార్చుకోవాలని అన్నారు సమావేశంలో కార్యక్రమంలో మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, ఆర్మూర్ డివిజన్ నాయకులు దేవరాం, దామోదర్,సురేష్,రమేష్ లు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సాయరెడ్డి, బాబన్న, కిషోర్, లింబాద్రి, ఈ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీపై నిరసన ప్రదర్శన



ఎమర్జెన్సీ నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రదర్శన చేసిన నాయకులు

సిరికొండ జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీ చీకటిరోజులకు నిరసనగా సిరికొండలో బీజేపీ నాయకులు ప్రదర్శన చేశారు. నాటి ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్పటి ఎమర్జెన్సీ రోజుల్లో ఎందరో ప్రజాస్వామిక వాదుల్ని జైళ్లపాలు చేసిందని నాయకులు మాట్లాడారు. ఆనాటి రోజుల్లో వివిధ పార్టీల నాయకులను అరెస్టులు చేసి జైళ్లల్లో నిర్బంధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మహేందర్, బాబురావు, నాయకులు అజయ్, తాళ్ల శ్రీనివాస్, గోపి శ్రావన్‌రెడ్డి,గంగారెడ్డి పాల్గొన్నారు.

10వ తరగతి సప్లిమెంటరీ ఫలితాల విడుదల

నిజామాబాద్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయి. జిల్లా నుంచి 815 మంది పరీక్షలకు హాజరుకాగా 680 మంది ఉత్తీర్ణులైనట్లు డీఈవో అశోక్ తెలిపారు. ఉత్తీర్ణత శాతం 83.44గా నమోదైందని విద్యార్థులు తమ హాల్‌టికెట్లను తీసుకొని పరీక్ష ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్ నుంచి చూసుకోవాలన్నారు. రీకౌంటింగ్ జవాబు పత్రాల కొరకు రూ.500లు ఒక్కో సబ్జెక్టుకు, రీవెరిఫికేషన్ ఫోటో కాపీ కొరకు రూ.1000 ఒక్కో సబ్జెక్టుకు చెల్లించాలన్నారు. ఫీజును ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించవచ్చని ఆయన తెలిపారు.

సింగంపల్లిలో బోనాల పండుగ

మోపాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాలతో మహిళలు మహాలక్ష్మి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం పాడిపంట ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ బోనాలతో అమ్మవారి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ తోడుదొంగలే

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ తోడుదొంగలేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మోపాల్ మండలంలోని కంజర్, కులాస్‌పూర్, చిన్నాపూర్, చిన్నాపూర్ తండా, బాడ్సి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. బాడ్సి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీ రాష్ట్రాల్లో జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ఎన్నో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ గోర్కంటి లింగన్న, డీసీవో శ్రీనివాస్‌రావు, ఎంఆర్‌వో, ఎంపీడీవో, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : అదనపు కలెక్టర్



సాంఘిక సంక్షేమ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

మోపాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంజర్ గ్రామ శివారులో ఉన్న మహిళా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సానిటేషన్‌ను, వంటశాలను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తపడాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు. పాఠశాలలో విద్యార్థులు సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆయన వెంట జిల్లా, మండల స్థాయి అధికారులు, సాంఘిక సంక్షేమ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

సీఎంను విమర్శించే నైతికహక్కు ప్రశాంత్‌రెడ్డికి లేదు

● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేశ్‌రెడ్డి

డిచ్‌పల్లి,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా నేరవేరుస్తూ 9రోజుల్లోనే 9వేల కోట్ల రైతు భరోసా నిధులు, ఖాతాల్లో వేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని అభివృద్ధి చేస్తున్న సీఎంను ప్రతిపక్ష నాయకుడు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి విమర్శించడం అర్ధరహితమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి ఖండించారు. శుక్రవారం డిచ్‌పల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తున్నా విమర్శలు చేయడం తగదని, కేసీఆర్ పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీకి 4ఏళ్లు పట్టిందని బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని విమర్శించారు. అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు సరికాదన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో జిల్లాపరిషత్, మండల పరిషత్, ఎంపీపీలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. నిరుపేద లకు ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కట్టిస్తుందని ఇళ్లనిర్మాణానికి ఉచి తంగా 5లక్షల రూపాయలు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. మంచిప్ప ప్రాజెక్టు నిర్మాణానికి తెచ్చిన కోట్లాది రూపాయలు గల పైపులు పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో పైపులు ధ్వంస మవుతున్నాయన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నర్సయ్య, ఎస్టీ సెల్ నాయకులు యాదగిరి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పులి వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

బారీకేడ్‌లను అందజేసిన సన్‌రైస్ ఆసుపత్రి యాజమాన్యం



బారీకేడ్‌లను అందజేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

నిజామాబాద్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సన్‌రైస్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం శుక్రవారం నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులకు 20 బారీకేడ్‌లను అందజేశారు. డాక్టర్ చిద్రావర్ రాఘవేందర్, వినయ్ ధన్‌పాల్‌లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తదితరులకు బారీకేడ్‌లను అందజేశారు. ట్రాఫిక్ నియంత్రణ, డైవర్షన్, వీఐపీ బందోబస్తులకు, వివిధ అవసరాలకు వీటిని వినియోగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో వివిధ వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ కోరారు.

పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

నిజామాబాద్ అర్బన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి):నగరంలోని ఎల్లమ్మగుట్టలో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జీఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు శుక్రవారం ఉచిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి పద్మ, భూగర్భ గనుల శాఖ అధికారి గోవర్ధన్ పాల్గొన్నారు. జీఆర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నరేష్‌బాబు ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడు అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా సామాజిక దృక్పధంతో ఎంతో మందికి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు నరేష్‌బాబు, కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల నిర్వాహకుడు మామిడాల మోహన్, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న చైల్డ్‌డెవలప్‌మెంట్ అధికారిణి పద్మ

నల్లవెల్లి, సిర్నాపల్లి బస్సు ట్రిప్పులను పెంచాలి

ఇందల్వాయి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి నల్లవెల్లి, సిర్నాపల్లి బస్సు ట్రిప్పులను పెంచాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో రెండు గ్రామాలకు రెండు బస్సులు ఉండేవని కరోనా సమయంలో ఒక బస్సు రద్దు చేయడంతో రెండు గ్రామాలకు చెందిన ప్రయాణికులు ఒకే బస్సులో పోవడంతో రద్దీ పెరిగిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. కాలేజీ, స్కూల్ విద్యార్థులు ఎక్కువ కావడంతో వృద్ధులకు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా మునిపటిలాగే సిర్నాపల్లి, నల్లవెల్లి రెండు బస్సులను యదావిధిగా నడిపించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయాలకు గంగా జలాల సమర్పణ

నిజామాబాద్ కల్చరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రతియేటా నగరంలోని ఆలయాలకు అందించే గంగా జలాల సమర్పణను కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సర్వసమాజ్ కమిటీ నుంచి డప్పు వాయిద్యాలతో గంగానది జలాలను తీసుకెళ్లి మొదటగా ఖిల్లా రఘునాథ రామాలయం, శంభులింగేశ్వరాలయం, దేవి రోడ్డులోని దేవి ఆలయంతోపాటు పలు ఆలయాలకు సమర్పించారు. ఈ సందర్భంగా సర్వసమాజ్ కమిటీ ప్రతినిదులు మాట్లాడుతూ ఆషాడమాసం తొలి శుక్రవారం రోజున నదీ జలాలను తీసుకొచ్చి ఆలయాలకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆషాడమాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడంలో భాగంగా నదీ జలాలతో స్నానము ఆచరింపజేయడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

ధర్పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వైద్య సిబ్బంది ఫ్రైడేను డ్రైడేగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిలువ ఉన్న నీటిని పరిశీలించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటిని నిలువ ఉండకుండా చూడాలన్నారు. నీటి నిలువ వల్ల దోమలు వ్యాపిస్తాయని దీనివల్ల విషజ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. నిలువ ఉన్న నీటిని పరిశీలించి పారబోశారు. దోమల వ్యాప్తి నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



నగరంలో పూరిజగన్నాథుని రథయాత్ర

జై జగన్నాథ..

(ఐదో పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన రథోత్సవంలో స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో పూరిజగన్నాథుని అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇస్కాన్ సంస్థ సేవలను భక్తులకు అందించడం అభినందనీయమని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా భక్తులకు శ్రీకృష్ణుని తత్వాన్ని వివరించడం ఆనందంగా ఉందని అన్నారు.

కలియుగంలో శ్రీకృష్ణుడి తత్వం తెలుసుకోవాలి..

కలియుగంలో భక్తులు పడుతున్న కష్టాలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం శ్రీకృష్ణుడి తత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఇస్కాన్ నవీముంబాయి ఉపాధ్యక్షుడు వైష్ణవాంగ్రి సేవక్ దాస్ అన్నారు. శ్రీకృష్ణుడు భాగవతంలో తమ లీలలను భక్తులకు తెలియజేశారని శ్రీకృష్ణతత్వమే మనందరికి అనుసరనీయమని అన్నారు. భగవద్గీతలో ప్రతీ శ్లోకం నేటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మార్గనిర్దేశం చేసేటటువంటి గ్రంథం అని అన్నారు. ఇస్కాన్ ద్వారా యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ సమస్యలను ఎలా అధిగమించాలో తెలియజేస్తున్నామని అన్నారు.

విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ ఎంలు క్రమం తప్పకుండా సమీక్ష జరపాలన్నారు. నిరంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడకుండా చూడాలన్నారు. వారికి ఈ సబ్జెక్టుల లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ విద్యార్థి ఇంటర్మీడియెట్‌లో చేరే విధంగా చూడాలన్నారు. ఒక్కొక్క విద్యార్థి వివరాలను సేకరించి కళాశాలలో ప్రవేశాలు పొందే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామన్నారు. నోట్‌బుక్స్ కూడా 80 శాతం అందించామన్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను కూడా ఒక జత అందించామన్నారు. రెండో జత యూనిఫామ్‌లను మహిళా సంఘాలు కుట్టించి ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన మరమ్మతుల పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలలో పూర్తిస్థాయిలో అడ్మిషన్లు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఐఈవో రవికుమార్, డీఈవో అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజిని, నాగోరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

'స్థానిక' రిజర్వేషన్లపై నేతల దృష్టి

(ఐదో పేజీ తరువాయి)

మండల పరిషత్‌లో మొత్తం 307 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జిల్లాలో 33 మండలాలు ఉండగా 2 అర్బన్ మండలాలను మినహాయిస్తే 31 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించగానే నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో మాత్రం పంచాయతీ ఎన్నికల సందడి మొదలయ్యింది.

చంద్రబాబు పై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

● టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్

సుభాష్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబును విమర్శించే స్థాయి కవితకు లేదన్నారు. తెలంగాణ జాతి గౌరవాన్ని మంటగలిపిన కవిత తెలుగుజాతి అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన చంద్రబాబుపై మాట్లాడడం సరికాదన్నారు. తెలంగాణలో తెలుగు దేశం పార్టీ బలపడుతుందని గ్రహించి మళ్లీ అస్తిత్వం కోసం టీడీపీపై విమర్శలకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. రాజకీయ పబ్బం గడపడానికి మారువేషం వేసి ప్రజలను మభ్యపెట్టడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు స్మరణ చేయనిదే మీకు పొద్దు గడవదా అని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రాజెక్టుల పేరు చెప్పి కేసీఆర్ కుటుంబం దోచుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చి మద్యం కుంభకోణంలో నెలల తరబడి తీహార్ జైలులో ఉండి వచ్చి, మతిభ్రమించి మాట్లాడుతున్నావని అన్నారు. ఇకపై చంద్రబాబు నాయకుడు, టీడీపీ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మళ్లీ తెలంగాణలో తెలుగుదేశం ప్రభంజనం రాబోతుందన్నారు. నీతోపాటు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు అందరు కలిసి దుష్టచతుష్టంగా ఏర్పడినా ఏమీ చేయలేరని అన్నారు.

చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.187	రూ.220	రూ. 270
వెన్‌కాబ్(కిలో)	: రూ.197	రూ.230	రూ. 280



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.98,400	రూ.90,800	రూ.1100

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : కన్నప్ప (11.20, 3.00, 6.40, 10.20)
స్ర్కీన్-2 : కుబేరా (11.40, 3.20, 7.00, 10.40)
స్ర్కీన్-3 : ఎఫ్-1 ది మూవీ (తెలుగు) (10.05, 1.20)
: మార్గన్ (4.35)
: ఎఫ్-1 ది మూవీ (ఇంగ్లీష్) (7.25, 10.40)
స్ర్కీన్-4 : సితారే జమీన్ పర్ (హిందీ) (10.10, 4.30, 10.50)
: మా (హిందీ) (1.35, 7.55)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : కన్నప్ప (10.40, 3.40, 7.10, 10.35)
స్ర్కీన్-2 : కుబేరా (10.30, 1.55)
: మార్గన్ (5.25, 10.50)
స్ర్కీన్-3 : కన్నప్ప (12.25)
: కుబేరా (3.50, 7.15, 10.40)

దేవి : కన్నప్ప (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కుబేరా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మా (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: మార్గన్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్